




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 177

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 24 నవంబరు 2023





## ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ నాగార్జున యాదవ్ వివాహ వేడుకకు హాజరైన సీఎం వైఎస్ జగన్



**తాడేపల్లి,కలంకౌంటర్ :** తాడేపల్లి సీఎస్ఆర్ కళ్యాణమండపంలో జరిగిన వేడుకలో నాగార్జున యాదవ్, వధువు హారికలను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి.

## నూతన దంపతులను ఆశీర్వదించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**గుంటూరు,కలంకౌంటర్ :** జనసేన పార్టీ అధ్యక్షుని రాజకీయ కార్యదర్శి పి.హరి ప్రసాద్ కుమారుడు మనోజ్ వివాహం ఐశ్వర్యతో గుంటూరులో బుధవారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ నూతన దంపతులను ఆశీర్వదించారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఆధ్యాత్మిక ప్రవచనకర్త



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా, మోపిదేవిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న స్వయంభు శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆధ్యాత్మిక ప్రవచన కర్త – నైమిషారణ్య పీఠాధిపతులు పరమ పూజ్య శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. బాల బ్రహ్మానంద సరస్వతి ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకునగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాల బ్రహ్మానంద సరస్వతి ని ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు. బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనంచేశారు.

## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి గుమ్మనూరు జయరాం



**విజయవాడ,కలంకౌంటర్ :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం గురువారం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా కార్యనిర్వాహణాధికారి అమ్మవారి శేషవస్త్రం ప్రసాదాలు అందచేశారు.

## అయ్యప్ప స్వాములు,దీక్షాదారులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎస్పి



**గుడివాడ,కలంకౌంటర్ :** దానాల్లోకెల్లా అన్నదానం మహోన్నతమైనదని గుడివాడ డిఎస్పి పి.శ్రీకాంత్ అన్నారు. పట్టణం లో బంటుమిల్లి రోడ్డులోని శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానంలో జరుగుతున్న మండల మరియు మకర జ్యోతి మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా తొలుత అయ్యప్ప స్వామివారికి డీఎస్పీ శ్రీకాంత్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా సకల మాలాదారులు, దీక్షాదారులకు నిర్వహిస్తున్న అన్నప్రసాద కార్యక్రమాన్ని టూ టౌన్ సిఐ తులసీదర్, దేవస్థాన అన్నదాన కమిటీ సభ్యులతో కలిసి డీఎస్పీ శ్రీకాంత్ ప్రారంభించారు. మండల, మకర జ్యోతి ఉత్సవాలను పురస్కరించుకొని 60 రోజులపాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నదాన కమిటీ సభ్యులను డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షుడు యక్కల మణిదీప్, అన్నదాన కమిటీ సభ్యులు కొత్త వీరయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే యరపతినేని...



**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** హైదరాబాదులో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు. ఇటీవల చంద్రబాబు నాయుడ అక్రమ అరెస్టులు, లోకేష్ పై పెట్టిన సిఐడి కేసుల గురించి కూడా చర్చించడం జరిగింది. అక్రమ అరెస్టుల గురించి హైకోర్టు చేసిన కామెంట్స్ మీద కూడా ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి, ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబు నాయుడుని రాజకీయ కక్షతో అక్రమ అరెస్టు చెయ్యడమనేది ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి మీద చాలా వ్యతిరేకత వచ్చింది. చంద్రబాబు నాయుడుపై సానుభూతి, తెలుగుదేశం పార్టీ మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలదనే ఒక నిర్ణయానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంకూడా వచ్చినట్లుగా చెప్పడం జరిగింది.మీ "యువగళం పాదయాత్ర" కూడా క్యాడర్లో ఉత్సాహాన్ని కూడా నింపడం జరిగింది. దాన్ని చూసి తట్టుకోలేకనే ఈరోజు ఇన్ని కేసులు పెట్టి, 3 నెలలు పాదయాత్రను కూడా ఆపడం. మరలా మీరు త్వరలోనే పాదయాత్ర స్టార్ట్ చేసి క్యాడర్లో నూతన ఉత్సాహం నింపాలనుకోవడం చాలా శుభ పరిణామం.గురజాల నియోజకవర్గంలో జరిగిన కొన్ని పరిణామాలను కూడా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నియోజకవర్గంలో "భవిష్యత్తుకు గ్యారంటీ" స్టేట్లో సెకండ్ ర్యాంకు వచ్చింది. అదేవిధంగా గతంలో సభ్యత్వ నమోదులో స్టేట్ సెకండ్ రావటం, ఇబ్బందులు ఉన్నా, అక్రమ కేసులు పెట్టినా, నిర్బంధం ఉన్నా ఎటువంటి పరిస్థితుల్లో వెనక్కి తగ్గేది లేదు. గురజాల, మాచర్ల నియోజకవర్గాల మీద తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం. రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది. వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులకు గురైన తెలుగుదేశం పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని పూర్తిగా భరోసా కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని కూడా లోకేష్ ని కోరడం జరిగింది. దానికి పూర్తిగా ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలిపి రాష్ట్రంలో సంపూర్ణమైన మెజార్టీతో అధికారంలోకి రావడం జరుగుతుంది. వైసీపీకి రానున్న ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష హెూదా దక్కదు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన ఈ సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించి ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనేది ఈరోజు ప్రజల స్పందనను బట్టి అర్థమవుతావుందని యరపతినేని నారా లోకేష్ కి చెప్పడం జరిగింది.

# జ్యోతి సురేఖ ప్రతిభ జిల్లాకు గర్వకారణం

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** వెన్నం జ్యోతి సురేఖ ప్రతిభ జిల్లాతో పాటు దేశానికి గర్వకారణమని.. వివిధ అంతర్జాతీయ టోర్నమెంట్లలో ఆమె పతకాలు సాధిస్తుండటం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఇటీవల చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో మూడు బంగారు పతకాలు, బ్యాంకాక్లో నవంబర్ 3 నుంచి 10 వరకు జరిగిన 23వ ఆసియా ఆర్చరీ ఛాంపియన్షిప్లో వ్యక్తిగత రజతం, టీమ్ స్వర్ణ పతకాన్ని జ్యోతి సురేఖ సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ ఆర్చర్, డిప్యూటీ కలెక్టర్ వెన్నం జ్యోతి సురేఖ గురువారం కలెక్టర్ డిల్లీరావును మర్యాద పూర్వకంగా కలిశారు. జ్యోతి సురేఖను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని.. స్పోర్ట్స్ కోటాలో అంతర్జాతీయ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే నెలలో రాష్ట్రంలో క్రీడలను పండగలా నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ఐదు అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. క్రీడాకారులు సురేఖను ఆదర్శంగా తీసుకొని జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మన రాష్ట్రం నుంచి భారత జట్టుకు క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తుంటే వారిలో ఎన్టీఆర్ జిల్లా నుండి ఎక్కువ మంది ఉండటం శుభపరిణామం అని కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

# బీసీ కులగణన పేరిట భారీ మోసం

● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర



**గుంటూరు,కలంకౌంటర్ :** బీసీ కులగణన పేరిట వైసీపీ భారీ మోసానికి తెరలేపిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బ్లాక్మెయిల్ చేసి బీసీలకు అందే లబ్ధి తొలగించేందుకు కుట్ర పన్నారన్నారు. ప్రైవేటు సంస్థలకు బీసీల సమాచారమిచ్చి తమ బతుకులు తాకట్టు పెడుతున్నారన్నారు. మోసపూరిత రాజకీయాలతో ఎన్నికల్లో లబ్ధి పొందాలని చేసే ప్రయత్నమే సామాజిక బస్సు యాత్రలు అని పేర్కొన్నారు. బీసీలను బానిసలుగా జగన్మోహన్ రెడ్డి దిగజార్చారన్నారు. వైసీపీ బీసీల పోరాట కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బీసీ కులగణన పేరిట వైసీపీ ప్రభుత్వం భారీ మోసానికి తెరలేపిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆరోపించారు. బ్లాక్మెయిల్ చేసి బీసీలకు అందే లబ్ధి తొలగించేందుకు కుట్ర పన్నారన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడారు. ప్రైవేటు సంస్థలకు బీసీల సమాచారమిచ్చి వాళ్ల బతుకులు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. మోసపూరిత రాజకీయాలతో ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. అందులోని ప్రయత్నమే వైసీపీ సామాజిక బస్సు యాత్రలని దుయ్యబట్టారు. సామాజిక వర్గాల బతుకులు బుగ్గి చేసి సామాజిక యాత్రలు చేయడానికి సిగ్గు ఉండాలని మడ్డిపడ్డారు. బీసీలను బానిసలుగా సీఎం జగన్ దిగజార్చారని విమర్శించారు. వైసీపీ బీసీల పోరాట కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని కొల్లు రవీంద్ర తెలిపారు.

# గతం గుర్తు చేసుకుందాం... బాబు రుణం తీర్చుకుందాం - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు,కలంకౌంటర్ :** మహిళల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పరమసముద్రం 8వ రోజు " గతం గుర్తు చేసుకుందాం... బాబు రుణం తీర్చుకుందాం... కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. మహిళలు తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టే పథకాలను గూర్చి ఇంటింటికి వివరిస్తూ తిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... 2024 ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తే పథకాలు రద్దు చేస్తారంటూ వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్నారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ఎలా ప్రవేశపెడతారన్న అనుమానం అవసరం లేదని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సంపదను సృష్టించి పథకాలు అమలు చేయడంలో దిట్టని ప్రజలకు వివరించారు. దళిత బిడ్డలు విదేశాల్లో చదువుకోవాలని గొప్ప ఆలోచనతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి శ్రీకారం చుట్టారని, ప్రభుత్వం మారి వైసిపి అధికారంలోకి వచ్చాక పేరు మార్చి జగనన్న విదేశీ విద్య అని పేరు మార్చారే తప్ప ఆచరణ లో లేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగన్మోహన్ రెడ్డి ఇద్దరు ఒకటేనా అని ప్రశ్నించారు. ఇలా పేరు మార్చడం విన్నప్పటి నుంచి నా కడుపు రగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని రాసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మార్చడం సరికాదన్నారు. దళితుల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం సుమారు 27 పథకాలను ప్రవేశపెడితే నేడు ఆ పథకాలు ఇత్తేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు. దళితుల ద్రోహి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. టిడిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో ఎస్సీ కార్పొరేషన్ రూ. 1000 కోట్లు నిధులు కేటాయించిన ఘనత టిడిపి అధినేతదే అన్నారు. దళితుల కు అండదండలుగా చంద్రబాబు ఉంటే జగన్ మోహన్ రెడ్డి కేవలం దళితులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ మరొక అడుగు ముందుకు వేసి హత్యలు చేసి డోర్ డెలివరీలో చేసిన వ్యక్తి నేడు శాసనమండలికి రావడం బాధాకరంగా ఉందన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద వితరణశాలకు రూ 1,01,116/-లు విరాళమందజేసిన కోటపాటి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలోని కనిగిరి రోడ్డులో అయ్యప్ప స్వామి దేవాలయం లో భక్తుల భోజనశాల నిర్మాణానికి దాత టిడిపి నాయకులు కోటపాటి జనార్దన్ రావు రూ 1,01,116/- రూపాయలు గురువారం అయ్యప్ప దేవస్థాన కమిటీ సభ్యులకు అందించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందంగా ఉండాలని ప్రజలు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గురుస్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, ఎన్ మురళి, దాసరి శ్రీను, కాటా చెంచురామయ్య, ఉన్నం వీరాస్వామి, మాదాల వెంకటేశ్వర్లు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి దింటకుర్తి వీర రాఘవ ఉదయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు లో వారి ఇంటి వద్ద పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు , 42 వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి,39 వ డివిజన్ కార్పొరేటర గుడివాడ నరేంద్ర రాఘవ,ఆర్యవైశ్య సంఘం నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## జగన్ పై సీఐడీకి ఫిర్యాదు చేసిన మేదర సామాజిక సంఘం

**విజయవాడ, కలంకౌంటర్ :** మేదర సామాజికవర్గాన్ని ఎస్సీ జాబితాలో చేరుస్తామని చెప్పి సీఎం జగన్ మోసం చేశారంటూ ఆ సామాజిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహారావు సీఐడీకి ఫిర్యాదు చేశారు. తమను ఎస్సీల్లో చేరుస్తామని ప్రతిపక్ష నేత హెూదాలో ఉన్నప్పుడు జగన్ హామీ ఇచ్చారని... ముఖ్యమంత్రి అయిన తర్వాత పట్టించుకోలేదని విమర్శించారు. 2019లో ఏలూరులో నిర్వహించిన బీసీ గర్జన సభలో జగన్ హామీ ఇచ్చారని చెప్పారు. జగన్ సీఎం అయిన తర్వాత అనేకసార్లు కలిసి వినతి పత్రాలను ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని దుయ్యబట్టారు.

# వెలంపల్లి పర్యటన







**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక 35 వ శ్రీనివాసరావు గురువారం మేయర్ రాయన డివిజన్ లో ఎం ఎల్ ఏ వెలంపల్లి భాగ్యలక్ష్మి తో కలిసి పర్యటించారు

# గో సేవలో వాసవి క్లబ్స్

## పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు కు ఘన సన్మానం









**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక దేశాయిపేట లో శ్రీ బృందావన పుర గో సంఘంలో వాసవి క్లబ్, కపుల్స్ క్లబ్, వనిత క్లబ్ సంయుక్తంగా గోసేవా కార్యక్రమాలు నిర్వహించారు. గోవులకు ఉపయోగ పడే గరిక స్థంభం ప్రతిష్ట, గోవులకు దాణ, గో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐ పి సి యండూరి సురేష్ ,డి పి ఓ తూనుగుంట్ల రంగనాయకులు,డి పి ఓ శ్రీకాకోళపు రేణుక రాణి, జెడ్ సి వేముల శిరీష ,కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు వేముల కృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు అన్నం అశోక్, ఉప అధ్యక్షులు వికే ఎన్ మూర్తి ,కార్యదర్శి తమ్మన పవన్ కుమార్, వాసవి వనిత అధ్యక్షురాలు జల్లూరి దివ్యశ్రీ,కోశాధికారి అన్నం సునీత,వాసవి కపుల్స్ కార్యదర్శి తమ్మన మధు ,కోశాధికారి కోట శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

**ఘన సన్మానం..** అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు జన్మదినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ రమా సహిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో వెలంపల్లి







**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక 41,42 డివిజన్ లలో ఏపీ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● ఏపీఎస్జిఆర్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి



**మచిలీపట్నం కల్చరల్, కలంకౌంటర్ :** పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎన్పి శాస్త్రి అన్నారు. స్థానిక రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ భవనంలో గురువారం జరిగిన సభలో శాస్త్రి మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు జమ చేయాలని, 70-75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు గతంలో వలె 10%, 15% అడిషనల్ క్వాంటం పెన్షన్ మంజూరు చేయాలని, డి ఆర్ బకాయిలు ఏకకాలంలో చెల్లించాలని, పిఆర్సి బకాయిలు చెల్లించాలని కోరారు. మెడికల్ రియంబర్స్మెంట్ మొత్తాన్ని రెండు లక్షల నుండి అయిదు లక్షలకు పెంచాలని కోరారు. ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా అన్ని వ్యాధులకు చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పెన్షనర్ల సమస్యలను ఖజానా శాఖ రాష్ట్ర సంచాలకులు మోహన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి లకు వివరించినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పిఎస్ఎన్పి శాస్త్రి, రాష్ట్ర కోశాధికారి పి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఆశీర్వాదం, కోశాధికారి ఏ శంకరరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు, మండల శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం లో మేయర్ వెంకటేశ్వరమ్మ, పేర్ని కిట్టు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** 14 వ డివిజన్లి సచివాలయం నందు నిర్వహించిన ' వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ చిటికిన వేంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్లు శీలం భారతి మాడపాటి విజయలక్ష్మి, వైసిపి యువ నాయకుడు యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జి పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ),పలువురు కార్పొరేటర్లు, ఇంచార్జ్ లు, కోఆప్షన్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఆడిటోరియంకు శంకుస్థాపన చేసిన ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు,కలంకౌంటర్ :** గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు దేవళ్ళ భాస్కరరావు... ఆయన కుమార్తె ఐశ్వర్య జ్ఞాపకార్థం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ ఆడిటోరియం నిర్మించబోతున్నారు. భాస్కరరావు ఆహ్వానం మేరకు, గురువారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు భాస్కరరావు అందించిన పుస్తకాలు, పెన్నులను నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు చేస్తున్న సేవలను తెలుసుకుని ఇంటూరి నాగేశ్వరరావు ఆయనను అభినందించారు. టిడిపి,జనసేన నాయకుల పరిచయ కార్యక్రమం అనంతరం జనసేన పార్టీ నాయకులతో ఇంటూరి నాగేశ్వరరావు పరిచయ కార్యక్రమం కొనసాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా అక్కడికి వచ్చిన జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక్కొక్కరిని ఇంటూరి నాగేశ్వరరావు కి భాస్కర్ రావు పరిచయం చేశారు.రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, రెండు పార్టీలు సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, టిడిపి నాయకులు పొట్టేళ్ల మురళి, ఇరువురి ఉపేంద్ర, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెం ప్రసాద్, గుడ్లూరు మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్, అన్నంగి చలపతి, గుండెమడుగుల భాస్కర్, భైరవరపు రాజా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సోలార్ కోల్డ్ రూమును ప్రారంభించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి





**కందుకూరు,కలంకౌంటర్ :** ఉలవపాడు మామిడి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్...కలెక్షన్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్ ని ప్రారంభించిన కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి.

# వైభవోపేతంగా అఖండ దీపం



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** స్థానిక మూడు స్తంబాలు సెంటర్ సమీపంలో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం లో అఖండ దీపం, ఆకాశ దీపం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారి అన్నం బాబురావు, వాకముల్లు శ్రీనివాసరావు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కలంకౌంటర్ ఈ - పేపర్ ను ఆదరిస్తాం

## • వాసవి క్లబ్స్ ప్రతినిధులు






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కలం కౌంటర్ దినపత్రిక నిస్వార్థం గా అన్ని వర్గాల న్యూస్ కవర్ చేస్తూ తాజాగా ఈ - పేపర్ ఆవిష్కరణ చేయడం హర్షణీయమని అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు,వాసవి క్లబ్స్ ప్రతినిధులు ఐ పి సి యండూరి సురేష్, వైసీపీ యూత్ విభాగం రాష్ట్ర నాయకుడు వేముల కృష్ణ, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ వేముల శిరీష,శ్రీకాకోళపు రేణుకా రాణి, తూనుగుంట్ల రంగనాయకులు, వాసవి క్లబ్ అధ్యక్షుడు అన్నం అశోక్ పేర్కొన్నారు. గురువారం గోసంఘంలో కలం కౌంటర్ ఈ - పేపర్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ - పేపర్ ను ఆదరిస్తామని, పత్రిక అభివృద్ధి కి అండగా ఉంటామన్నారు. పత్రిక అధినేత రవికుమార్ కు అభినందనలు తెలిపారు.





సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన చెన్నైలోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్-న్యూన్ కిమ్.

–అమరావతి,కలంకౌంటర్ :




# భారత్ అండర్ -19 బృందం ఇంద్రకీలాద్రి లో





**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కు భారత్ అండర్ –19 క్రికెట్ బృందం అమ్మవారి దర్శనం కోసం విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు , పాలక మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అధికారులు , ట్రస్ట్ బోర్డు సభ్యులు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డ్ సభ్యులు బుద్ధా రాంబాబు, కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసులు, బచ్చు మాధవీ కృష్ణ, సహాయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు సులభతరం - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

**కందుకూరు,కలంకౌంటర్ :** ఉలవపాడు మండలం కరేడు మేజర్ పంచాయతీలో నూతనంగా నిర్మించిన రెండవ గ్రామ సచివాలయం, రైతు బరోసా కేంద్రాలను కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిచేతుల మీదుగా ప్రారంభించారు.ప్రారంభించిన అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ ప్రజలకు సేవలు మరింత సులభతరం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆర్ బి కె ఎలా ద్వారా రైతులకు అవసరమైన సమాచారాన్ని సేవలను అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఎంపీపీ వాయల మస్తానమ్మ,జడ్పీటీసీ చేవూరి అరుణ, సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు,ఉలవపాడు ఎంపిడిఓ చెంచమ్మ , వైస్ ప్రెసిడెంట్ తెడ్డు శ్రీనివాసులురెడ్డి,సెక్రెటరీ, KS చక్రవర్తి,స్వర్ణ పరంధమరెడ్డి,కుంకల మాలకొండ రెడ్డి,రమాల సింగారెడ్డి ,వైఎస్సార్సీపీ ఉలవపాడు మండల కన్వీనర్ నన్నం పోతురాజు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు దగ్గుమటి సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి లబ్ధిదారుడు జగనన్న ను ఆశీర్వదించాలీ



**కందుకూరు,కలంకౌంటర్ :**కందుకూరు అర్బన్ పరిధిలోని గుర్రంవారిపాలెం సచివాలయం నంబర్ 12 వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలు వద్దకు సంపూర్ణంగా చేరాలనే ఆశయం తోనే కుల గణనం చేపట్టారు అని అన్నారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో %బాజ ూు దీజ% మైనార్టీ అగ్రవర్ణాల పేద ప్రజలకు ఆసరా చేయూత తోడు ఆరోగ్య సేవలు అందించే విధానం ఆదర్శం. సంక్షేమాని అవినీతి రహితంగా అందించిన కారణజన్ముడు జగనన్న అని అన్నారు సంక్షేమం అభివృద్ధి అందుకున్న ప్రతి లబ్ధిదారుడు జగనన్న ఆశీర్వదించాలీ అని అన్నారు స్థానిక సచివాలయం ముఫై ఐదు కోట్ల పైచిలుకు అభివృద్ధి సంక్షేమం కోసం జగనన్న ఖర్చు చేయడం జరిగింది అని అన్నారు వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ భూహక్కు పేరుతో పేదలకు సర్వహక్కులు కల్పించడం జరిగింది అని అన్నారు. కందుకూరు అర్బన్ పరిధిలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలు తీరు అమోఘం అని అన్నారు ముందుగా సచివాలయం లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందిన సంక్షేమాని వివరించే బోర్డు ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం గుర్రంవారిపాలెం బావి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జెండాను అధ్యక్షుడు షేక్ రఫీ ఆవిష్కరణ చేశారు క్లస్టర్ 19 లో డోర్ టు డోర్ సందర్శించి ప్రజాతీర్పు సేకరించారు ఈకార్యక్రమం ఒక బోర్డ్ డైరెక్టర్ షేక్ సందాని, కృష్ణ బలిజ సంఘం డైరెక్టర్ పాశం కుమారి, కొండయ్య, ఎగ్జిక్యూటివ్ గృహ సారథులు వాలంటీర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com